
సంపుటి 22 సంచిక 92 జూలై 2016

**పూని ఏదైనా ఒక మేలు చేసి జనులకు చూపవోయి**



\- బాపు గారి బొమ్మ, eemaata.com వారి సౌజన్యంతో

# Vahini

Newsletter of Telugu Association Inc., Sydney published in

*Telugu*,

The second largest language spoken in India

## విషయ సూచిక


తొలిపలుకు – ప్రియ జూలూరు ........................................ 3

సెక్రెటరీ రిపోర్ట్ – ప్రాణ్ జూలూరు ........................................ 4

### కథలు

కర్ణాటక సంగీతం – సృజనాత్మకత – గిరిధర్ తిరుమలై ........................................ 6

మా నాన్న  - చాందిని బల్లా ........................................ 10

బాలానందం ........................................ 12

క్యాలెండర్ ........................................ 16

### రాజ భాష

సంస్కృతం నేర్చుకుందాం – నాగజ్యోతి లొల్ల........................................ 15


జూలై నెల ప్రత్యేక దినములు

19 వ్యాస పౌర్ణిమ (గురు పౌర్ణిమ)

**విజ్ఞప్తి**

మీ శీర్షికలు, వాణిజ్య ప్రకటనలు వాహిని పత్రికలో ప్రచురించడానికి, ప్రియ జూలూరుని vahini@sydneytelugu.org ద్వారా సంప్రదించగలరు. మీ ప్రచురణలు ప్రతి నెల 15వ తారీఖు లోపల పంపవలసినదిగా విజ్ఞప్తి. మీ రచనలతో పాటు ధ్రువీకరణ పత్రము, వాహినిలో ప్రచురించుటకు అంగీకార పత్రము జతపరచగలరు.


Disclaimer: It may be that this magazine uses some feely available content and material from web purely for informative purposes.

# వాహిని

తెలుగు అసోసియేషన్ ఇంక్. సిడ్నీ, మాస పత్రిక

PO Box 1382 Parramatta NSW 2124, Australia

email: vahini@sydneytelugu.org

| ఎడిటర్ | అసోసియేట్ ఎడిటర్ | వెబ్ పబ్లిషర్ |
|---|---|---|
| ప్రియ జూలూరు | - | శ్రీధర్ ఇమ్మడి |

## తొలిపలుకు



ఆషాఢ మాసం అనగానే పుట్టింటికి వచ్చిన కొత్త పెళ్లి కూతురు గుర్తుకు రాక మానదు. మూలం ఏమిటో తెలియదు కానీ మన తెలుగు వారి సంప్రదాయం ప్రకారం యీ మాసంలో అత్తా, కోడలు అలాగే అత్తా, అల్లుడు ఒకే గడప దాటకూడదు. తార్కికంగా చూస్తే కొత్తగా పెళ్ళయి అత్తగారింట్లో పద్ధతులు, ఆచారాలు అలవాటు చేసుకుంటూ కాస్త హడావిడి పడుతున్న కోడలు ఒకసారి మళ్ళీ అమ్మ దగ్గర చేరి తన సందేహాలు తీర్చుకొనే అవకాసం కోసమో లేక విరహం అనేది ఎంత మధురమో భార్యా భర్తలకి అనుభవ పూర్వకంగా తెలియ చెప్పటానికో మరి ఏ విధమైన కారణమో తెలియదు కానీ చాలా మంది కవులకు, కథకులకు, చిత్రకారులకు స్ఫూర్తి ఇచ్చిన సందర్భం ఇది.

ఇప్పుడు ఫోన్ లు, సోషల్ మీడియాలు వచ్చేసాయి కనక విరహం ఫాక్టర్ పెద్దగా వుండటం లేదనుకోండి. మైక్రో సోషలైసింగ్ తో ఫోన్ చేతిలో వుంటే పక్కన కూర్చున్నా అవసరం అయితే తప్ప పలకరించే పద్ధతి పోయింది. కానీ యివి లేని రోజుల్లో ఉత్తర ప్రత్యుత్తరాలతో సంభాషణలు సాగించే కాలంలో వుత్తరం రాయడంలో, జవాబు కోసం ఎదురు చూడడంలో, వచ్చిన జవాబు చదవడంలో వున్న అనుభూతి, ఉద్వేగము, ఆనందమే వేరు.

ఆషాఢ మాసంలోనే మనము త్రిమూర్తి స్వరూపుడైన గురువుని ఆరాధించే పర్వదినం గురు పౌర్ణిమ లేదా వ్యాస పౌర్ణిమను జరుపుకుంటాము. ఆషాఢ శుద్ధ విదియ నాడు పూరీ జగన్నాధ, బలభద్ర, సుభద్ర రథయాత్ర కన్నుల పండుగగా జరుపుతారు. అలాగే ఆషాఢ సప్తమిని భాను సప్తమి అని వ్యవహరిస్తారు. ఉత్తరం నుంచి దక్షిణ దిశకు పయనిస్తున్న ప్రభాకరుడు మూడు నెలల తర్వాత మధ్యకు చేరుకుంటాడు. ఆ రోజున పగలు, రాత్రి, నిమిషం ఘడియ విఘడియల తేడా లేకుండా సరిమనానంగా ఉంటాయి. ఆషాఢ మాసంలోనే తెలంగాణా ప్రాంతంలో సంప్రదాయబద్ధమైన మహంకాళి అమ్మవారి బోనాల పండుగ ఉత్సవాలను భక్తి శ్రద్దలతో జరుపుకొంటారు.

\- **మీ ప్రియ జూలూరు**

### ఎక్జిక్యుటివ్ కమిటీ

| | |
|---|---|
|  | ప్రెసిడెంట్: శివ శంకర్ పెద్దిభొట్ల<br>0430 190 012 |
|  | వైస్ ప్రెసిడెంట్: గోపాలక్రిష్ణ గటిగంటి<br>0433 333 585 |
|  | సెక్రెటరీ: ప్రాణ్ జూలూరు<br>0424 168 319 |
|  | ట్రెసరర్: మధు బైరెడ్డి<br>0425 209 397 |
|  | కమిటీ మెంబర్: కృష్ణమూర్తి తూఫ్రాన్ - 0422 343 189 |
|  | కమిటీ మెంబర్: రాంబాబు మట్టా<br>0435 398 440 |
|  | కమిటీ మెంబర్: శ్రీనివాసరావు కూచి - 0413 362 797 |

### సబ్ కమిటీలు

| | |
|---|---|
|  | వాణి కన్వీనర్ : సారధి మోటమర్రి<br>0430 002 130 |
|  | వాహిని ఎడిటర్: ప్రియ జూలూరు<br>0403 110 772 |
|  | తెలుగు స్కూల్ కోఆర్డినేటర్<br>మల్లిక్ రాచకొండ - 0431 680 092 |
|  | వనితా మండలి కోఆర్డినేటర్<br>శోభ వెన్నలకంటి - 8901 3636 |
|  | వెబ్ మాస్టర్ : శ్రీధర్ ఇమ్మడి<br>0400 031 546 |

### UIA మెంబర్స్

| | |
|---|---|
| | ప్రస్తుతం ఖాళీ |
| | ప్రస్తుతం ఖాళీ |

### ఫైనాన్సియల్ అడ్వైసరి కమిటీ

| | |
|---|---|
|  | మూర్తి పోతుకూచి |
|  | శ్రీనాధ్ ఖండవల్లి |
|  | సుందరం రాచకొండ |
|  | పబ్లిక్ ఆఫీసర్<br>రవి సీతంరాజు |

# SECRETARY REPORT

❖❖❖❖❖

Dear Respected Telugu Community Member,

Greetings!

We had two programs in the month of June one being on 12th seniors event and the other on 26th Vanitha Mandali's Biggest Morning Tea, fund raising for NSW Cancer Council.

On behalf of Executive Committee, I would like to thank you all for your attendance on 26th June for Vanitha Mandali's event and your generous donations for a noble cause. It was a great afternoon with an excellent outcome. The funds we have raised reached to in total $6201.00. It is over and beyond our expectations, once again thank you for your support.

As you understand, to pull out such an event in a short time, need time, effort and commitment from the team and a number of volunteers. But it was made possible by our Vanhitha Mandali in their own way. I would like to thank Smt. Shoba Vennelakanti and her team and each and every one of the volunteers who has contributed to the event and presented to us in such a beautiful fashion.

Our special thanks to the Event Sponsors Westmead Doctors and major sponsors Praveen Chella and an anonymous online donor who has contributed $500 for the cause

On other note, our seniors have spent an afternoon amongst the friends on 12th June. It was a great afternoon with all required information on the Wills, Power of Attorney and Estate Planning. Thanks and congratulations to the Seniors Subcommittee Co-ordinator Mr. Ravi Seethamraju and his team to bring such a valuable program to community.

We are gearing up to start Telugu Schools in Darcy Road Public School, Westmead and Strathfield South Public School, Strathfield along with Eastwood Public School, Eastwood from 24th July during third term after school holidays. The enrolments are already open, please contact Mr Mallik Rachakonda on school@sydneytelugu.org or Executive Committee on ec@sydneytelugu.org

On behalf of executive Committee, I would like welcome new life members into the Association.

- Mr. Narasimha Murthy Nagarajan
- Mr. Srinivas Byreddy
- Dr. Srinivasa Murthy Chennapragada
- Mr. Sai Gollapudi
- Smt. Cintia Ratan

Best Wishes,

Pran Juluru

Secretary - Telugu Association Inc. Sydney
E: Secretary@sydneytelugu.org
M: 0424168319


INDIAN CUISINE
blu ginger
CANBERRA
Address: 5 Genge St, Canberra ACT
Phone: (02) 6247 2228
MON - THURS
11:30am – 3:00pm
5:00pm – 10:00pm
FRI - SAT
11:30am – 3:00pm
5:00pm – 11:00pm
SUN
11:30am – 3:00pm
5:00pm – 10:00pm
Web: bluginger.com.au


Mirch Masala
INDIAN CUISINE
Sai K Annamaneni
Shop 3, 41 The Boulevarde
Strathfield, NSW 2135
tel 02 97463889
fax 02 97465889
mob 0433 143 143
web: www.mirchmasalaindian.com.au
Open for Lunch and Dinner 7 days a week
Mirch Masala Indian Cuisine Signature dishes are made to delight with every bite
We deliver to Burwood, Enfield, Homebush, Homebush West,
North Strathfield, Strathfield and Strathfield South

# సంగీతం - సృజనాత్మకత

*రచన : **డాక్టర్ గిరిధర్ తిరుమలై***

కర్ణాటక సంగీతం లో కీర్తనలను గురుంచి తెలుసుకోవడానికి ముందు, ఇందులో అంతర్లీనంగా ఇమిడివున్న గణిత శాస్త్రం, సృజనాత్మకత, మనో ధర్మం గురించి కొద్దిగా తెలుసుకుందాము.

ఈ పాటికి మీలో కొందరు కర్నాటక సంగీతం లో గణిత శాస్త్రం ఇమిడి వున్నట్లు ఒప్పుకుని వుంటారు. మొట్ట మొదట్లో సరళి స్వరాల నుండి అలంకారాలు నేర్చుకుంటున్నపుడు 1 వ, 2 వ, తిశ్రం, 3 వ కాలాలలో (speeds) లో ఎలా పాడాలి, ఎందుకు పాడాలి అన్న విషయాల గురించి చర్చించుకున్నాము. ఈ అభ్యాసంలో భాగంగా, ఈ మూడు కాలాలు (speeds) కలగలిపి పాడుకోవడం కూడా పరిపాటి. అలా కలగలిపి పాడుకున్నప్పుడు, గణితంలో వున్నా కూడికలు, తీసివేతలు వుపయోగించుకుంటే గాని అవి ఎలా కలిపి తాళయుక్తంగా పాడాలో విదితమవ్వదు.

అసలైన గమ్మత్తేమిటంటే, తెలిసో, తెలియకనో మరి కర్ణాటక సంగీతంలో గణిత శాస్త్రానికి సంబంధించిన క్రమశిక్షణ, హేమచంద్ - Fibonacci numbers, శ్రీనివాస రామానుజం - partitions, permutations & combinations వంటి ఆధునిక సూత్రాలను సులభ రీత్యా అర్థం చేసుకోవచ్చు. వాటిని ఈ సంగీతపు ప్రయాణం లో అన్వయించుకోవచ్చు. ఈ విషయం మీద వివరణ ఈ శీర్షికలో వ్రాయదలచుకోలేదు - మీకు తెలుసుకోవాలనే కుతూహలం వుంటే, దయచేసి ఈ పత్రిక సంపాదకులను సంప్రదించండి - నేను మీకు సవివరంగా తెలియచేస్తాను.



కటపయాది సూత్రం : స్వర స్థానాలను ఆధారంగా చేసుకొని మన పూర్వీకులు కర్నాటక సంగీతంలో 72 జనక రాగాలు వుండేటట్లు ఏర్పాటు చేసారు. ఈ విషయం మీలో చాలా మందికి తెలిసివుండవచ్చు. ఈ 72 రాగాలు చాల తార్కికంగా ఏర్పాటు చేయడమే కాకుండా వాటికి వున్న స్వరస్థానాలను కూడా ఏంతో తార్కికమైన పద్ధతిలో కూర్చి, ఒక సంస్కృత శ్లోకం మరియు చిన్న సంఖ్య మార్పిడి విధానం ద్వారా మనకు ఈ 72 రాగాల స్వర స్థానాలు మరియు 72 రాగాల పట్టి లో ఎక్కడ ఏ రాగం స్థిరపడి ఉన్నదన్నది మనకు మన పూర్వీకులు అందించారు. ఈ కటపయాది సూత్రమే సుందర కాండ పారాయణం ఎలా చెయ్యాలన్న విషయం కూడా మనకు తెలుపుతుంది. ఈ కటపయాది సూత్రం గురించి గాని ఈ శ్లోకం గురించి గాని ఈ శీర్షిక లో వ్రాయ దలచుకోలేదు - ఎందుకంటే, అది కొద్దిగ technical గా వుంటుంది . మీలో ఎవరన్నా ఈ విషయానికి సంబంధించిన వివరాలు తెలుసుకోవాలనుకుంటే మీకు పరిచయమైన ఒక మంచి గురువుని సంప్రదించండి.

क दि नव | टादि नव |
पादि पञ्च | याद्यष्ट |
कटपयादि संख्यां ||





Hyderabad - 2 Properties for Sale

Ultra modern, 2 bed room (with potential for 3rd bedroom), independent home on 488sq yds, with Puja room, Kitchen with family, built on western concept, with air/con., internal laundry, store room. Home has L shape living and dining area with panaromic views of the city from backyard along with servant quarters and 2 car spaces. Bed rooms have attached bathrooms with air/con. & dressing rooms.

The house is in Mahindra Hills Secunderabad.

Also separate land 488sq yds for sale at the same above address

Contact with details ktd2639@gmail.com

ఇప్పుడు కర్ణాటక సంగీతంలోని సృజనాత్మకత గురించి తెలుసుకుందామా మరి. ఈ పాటికి మీకందరికీ తెలిసే వుంటుంది - కర్నాటక సంగీతంలో చాలా నియమ నిబంధనలు మరియు వ్యాకరణ నిర్బంధనలు వున్నాయి అని. మరి ఇందులో సృజనాత్మకత ఎలా ఉంటుందని ఒక ధర్మ సందేహం రావచ్చు. తెలుగు భాషలో కూడా వ్యాకరణ నిర్బంధనలు చాలానే వున్నాయి. మరి ఆ భాషలో ఏంతో సృజనాత్మకత వుంది – ఈ సృజనాత్మకతని ఎందరో కవి పుంగవులు మనకు తమ కావ్యాల ద్వారా, కవితల ద్వారా అందించారు. అదే విధంగా, కర్నాటక సంగీతములో కూడా వ్యాకరణ నిర్బంధనలు మరియు శాస్త్ర పరమైన నిబంధనలను పాటిస్తూ కూడా సృజనాత్మకతకి చాల చక్కని అవకాశం వుంది. ఈ సృజనాత్మకత మనకు కృతులలో, స్వరప్రస్తారంలో, ఆలాపనలో, పల్లవి కూర్చే పద్ధతిలో అద్భుతంగా కనిపిస్తుంది.

ఇందులో ఇంకొక విషయమేమిటంటే, ఈ సృజనాత్మకత అంతా నూరు శాతం extempore, ఆసుకవితే. అంటే, మీరు ఒక ఆలాపన గాని, స్వరప్రస్తారము గాని, ఒక నెరవల్ గాని మీ గురువులు ద్వారా మరియు సంగీత విద్వాంసుల ప్రదర్శన ఆధారంగా అభ్యసించవచ్చు. కాని ఆ అభ్యసించినది అదే విధంగా ఎవ్వరు పాడలేరు. ఈ విషయం పై మీరు మీ గురువుల ద్వారా గాని మీకు ఎవరైనా కర్ణాటక సంగీతం బాగా తెలిసిన వారి ద్వారా గాని మరిన్ని విషయాలు తెలుసుకోగలరు. కర్ణాటక సంగీతాన్ని మీరు ఎంత వింటే మీకు దాని లోని మాధుర్యము అంత బాగా తెలుస్తుంది. ఆ విధంగా మీరు మరింత ఆస్వాదించగలుగుతారు. సృజనాత్మకతపై వివరణ అంటే అది ఒక మహా సముద్రమే. దీని గురించి రాయాలనుకుంటే అది వుద్గ్రన్థమే అవుతుంది.

రాగం – తానం – పల్లవి (RTP అనడం పరిపాటి) ప్రక్రియ ద్వారా సభకు విచ్చేసిన రసిక ప్రియులను సంగీతకారులు తమ గానం లేదా వాయిద్యం ద్వారా అలరించడం సర్వ సాధారణంగా ప్రతి కచేరీలో జరుగుతుంది. ఇందులో కూడా ఒక పల్లవిని 'సృష్టించడం' ఒక సవాలే మరి. ఇక్కడ కూడా ఏంతో సృజనాత్మకత కావాలి మరి. పల్లవి యొక్క పదాల సేకరణ, ఆయా పదాలు ఒక తాళం లో ఇమిడ్చి, నేరవల్ చెయ్యడానికి సమన్వయంగా ఉండేట్టు చేసి, అటువంటి పల్లవిని సభలో వివిధ గతులలో ఎంపిక చేసుకున్న తాళం ప్రకారం వ్యాకరణ బద్ధమైన ప్రాసయుక్తమైన స్వరాలను వెయ్యడము, రాగ మాలికలో స్వరాలను వెయ్యడము – ఇదంతా ఒక పెద్ద సవాలే మరి. ఇది ఒక విధమైనటువంటి అవధానమే మరి - రాగం – తానం – పల్లవి కూడా ఆశు కవిత్వము వంటిదే. పల్లవి గాత్రం లేదా వాయిద్యం ద్వారా ప్రేక్షకులకు వినిపిస్తున్నపుడు, అప్పటికప్పుడు లెక్కలు వేసుకుని పాడవలసి వుంటుంది.






Australia వాస్తవ్యులు real estate పాట "Location, Location, Location" పదే పదే వినే వుంటారు. అలాగే, కర్ణాటక సంగీతం లో కూడా "Listen, Listen, Listen" అన్నది చాలానే అన్వయిస్తుంది. మీరు కర్ణాటక సంగీతం లో ఒక రాగం గాని, ఒక కృతి గాని, ఒక రాగ ఆలాపన తీరు గాని, పదే పదే విని దానిని - మీరు ఏది వింటారో దానిని - కూలంకషంగా విశ్లేషిస్తే, మీరెంతో విజ్ఞానము సంపాదించుకో గలరు. ఇక్కడ "విశ్లేషణ" అన్నది చాలా ముఖ్యమైన విషయం. ఒక సంగీత సభకి వెళ్ళినపుడు ఆ సభలో లో కనీసం 2 -3 కొత్త విషయాలను గమనించే ప్రయత్నం చేసుకుంటే మీకెంతో మంచిది. సరదాగా ఒక పాటను యాంత్రికంగా నేర్చుకోవడం, మరి ఆ పాటను తిరిగి అదే విధంగా పాడటానికి లేదా వాయించడానికి ప్రయత్నం చెయ్యడం కూడా ముఖ్యమైన విషయమే.

ఇలాంటి విషయాలు మరెన్నెన్నో వున్నాయి. ఈ శీర్షికలో కొన్ని విషయాలను మాత్రం పేర్కొనడం జరిగింది. తదుపరి సంచికలో, గీతాలనుండి కీర్తనల దాక structure/format of various compositions, గొప్ప వాగ్గేయకారుల రచనలను గురించి, గొప్ప సంగీత విద్వాంసులు ఎలా పాడారు, ఇటువంటి అంశాలను గురించి చర్చించుకుందాం.

ఇప్పటికి సెలవు.

తెలుగు వాణి వ్యాపార ప్రకటనలికి కాని, ప్రోగ్రాం గురించి మీ అభిప్రాయాన్ని కాని, తెలుగు వాణి లో పాల్గొనడానికి కాని తెలుగు వాణి కన్వీనర్ సారధి మోటమర్రి గారిని 0430 022 130 మీద గాని లేదా email vani@sydneytelugu.org ద్వారా గాని సంప్రదించండి. మీరు తెలుగు వాణిని రేడియో 98.5FM ద్వారా ప్రతి శనివారము 8:30AM నుంచి 10:30AM(AEST) వరకు వినవచ్చును. అలాగే ప్రపంచంలో ఉన్న సిడ్నీ తెలుగు వాణి శ్రోతలు ఆ సమయంలో http://www.2000fm.com/ ద్వారా వినవచ్చును.

# మా నాన్న

*రచన : చాందిని బల్లా*

ట్రైన్ కదలడానికి ఇంకా పది నిమిషాలు టైం ఉందనుకుంట..లాస్య,కార్తీక్ ని నాన్న లోపలకి తీస్కొచ్చి కూర్చో పెట్టారు.. చెరొక చాకొలట్ ఇచ్చి చెరొక ముద్దు తీస్కున్నారు. . బై తాతయ్య అని పిల్లలిద్దరూ చేతులు ఊపుతున్నారు.. కిందకి దిగి కిటికి దగ్గర నుంచున్నారు నాన్న.. "అయ్యో వాటర్ బాటిల్ మర్చిపోయానమ్మా" అని పరిగెత్తుకుంటూ వెళ్ళారు.. వద్దు నాన్న అని చెప్పే లోపల వెళ్ళి తెచ్చేస్తున్నరు..నాన్న ఏమి మారలేదు..అనౌన్స్మెంట్ వినిపించింది ఇప్పుడే.. రైలు కూత వినిపిస్తుంది.. "జాగ్రత్త తల్లీ.వెళ్ళగానే ఫోన్ చెయ్యి..పిల్లలు జాగ్రత్త" అని ట్రైన్ కదిలే వరకు చెప్తూనే ఉన్నారు..

ట్రైన్ ముందుకెళ్తుంది.. నా ఆలోచనలు వెనక్కి పరిగెడుతున్నాయి..

చిన్నప్పటి నుంచి నాన్నంటే ఎప్పుడూ భయం లేదు.. ఎందుకంటే నాన్న నన్నెప్పుడు తిట్టలేదు.. కొట్టలేదు.. తన తల్లి లాగ చూస్కున్నారు.. నానమ్మ ఎలా ఉంటుందో నాకు తెలీదు కాని నాన్నెప్పుడు నన్ను అచ్చం మా అమ్మ లాగే ఉంది.. నా బంగారు తల్లి అనేవారు.. అలాగే అమ్మా అని పిలిచేవారు.. నాన్న, అమ్మ ఇద్దరు స్కూల్ టీచర్స్.. స్కూల్ నుంచి రాగానే నాతో ఆడుకోవడం నాన్న కి ఎంతో ఇష్టమైన పని..

ఎంత అల్లరి చేసినా ఏమనేవారు కాదు.. అందుకేననేమో కొంచెం మొండి గా తయారయ్యాను.. ఎవరి మీద కోపం వచ్చినా నాన్న మీద చూపించేదాన్ని.. అయినా బుజ్జగించడం తప్ప కోప్పడడం చూడలేదెప్పుడు.. ఒక్కసారి మాత్రం వర్షం లో తడుస్తూ సైకిల్ తొక్కుతున్నా అని గట్టిగా కొట్టారు.. వారం రోజులు మాట్లడ్డం మానేసా... అంతే ఆ తర్వాతెప్పుడూ కొట్టలేదు.. అమ్మ ఎప్పుడూ అంటూ ఉండేది "దాన్ని మీరే గారం పెట్టి చెడగొడుతున్నారు" అని.." ఇది నా బంగారు తల్లి. ఏమైనా అనగలనా??" అనేవారు నాన్న..

కాలేజ్ లో జాయిన్ అయిన దగ్గర నుంచి ఫ్రెండ్స్ ఎక్కువ గా ఉండడం తో నాన్న తో మాట్లాడడం కుడా తగ్గించేసా.కాలేజ్ లో దింపుతాను తల్లి అన్నా వద్దనేదాన్ని..ఏం మట్లాడినా విసుక్కునేదాన్ని..ఇంటర్ అయ్యాక బి.టెక్ కోసం హైదరాబాద్ హాస్టల్ లో ఉంటా అని చాలా గోల చేసాను..హాస్టల్ కి నన్ను పంపడానికి నాన్న చాల బాధ పడ్డారు.. అయినా నా పట్టుదలే గెలిపించుకున్నా.. చాలా తక్కువ మాట్లాడేదాన్ని నాన్న తో.. ఎప్పుడైనా నాన్న మాట్లాడదామని చేసినా మూవీ లో ఉన్నా అనీ, ఫ్రెండ్స్ తో బయట ఉన్నా అనీ పెట్టేసేదాన్ని..

www.indausimmigration.com
INDAUS IMMIGRATION
Immigration Professionals....Since 2003

అంతో ఇంతో చూడ్డానికి  బాగానే ఉండడం తో బి.టెక్ కంప్లీట్ అవ్వకుండానే సంబంధాలు వచ్చేసాయి.. నాన్న కి బాగా నచ్చిన సంబంధమే కుదిరింది.. నాన్న ఆనందానికి అవధులు లేవు.. త్వరలో నిశ్చితార్థం అనగా పెళ్ళి వాళ్ళు ఫోన్ చేసి అమ్మాయి క్యారక్టర్ మంచిది కాదని సంబంధం వద్దని చెప్పించారు.. నాన్న నవ్వడమే చూసాను కాని కళ్ళలో నీళ్ళు వస్తే ఎలా ఉంటారో ఆ రోజే చూసాను.. ముఖం చూపించలేక లోపలికి వెళ్ళిపోయాను.. అమ్మ ఒక పక్క ఏడుపు మొదలు పెట్టింది.. నేను చేసిన తప్పల్లా ఫ్రెండ్స్ తో షికార్లు తిరగడమే.. కాలేజ్ లో వచ్చే రూమర్స్ ఇంత ఎఫెక్ట్ చూపిస్తాయనుకోలేదు..

అందరితో మాట్లాడ్డం తగ్గించేసా.. ఒక్కర్తినే కూర్చుని ఉండెదాన్ని.. ఒక రోజు నాన్న నా దగ్గరకి వచ్చారు.. నాన్న ని పట్టుకుని వెక్కి వెక్కి ఏడ్చాను.. "నేనేం తప్పు చేయలేదు నాన్న" అన్నాను.. నాన్న నవ్వి "నా తల్లి గురించి నాకు తెలియదా" అన్నారు.. "నా ఫ్రెండ్ సత్యం వాళ్ళ అబ్బాయి శ్రీకాంత్ ఉన్నాడు.. వాడికి నువ్వు తెలుసంట.. వాడికి మంచి ఉద్యోగం కూడా ఉంది.. అన్నింటికి మించి చాలా మంచివాడు.. మనకి వాడు తగడేమో అన్న ఉద్దేశ్యం తో ఇన్నాళ్ళూ అడగలేదంట.. చాలా సంకోచిస్తూ అడిగాడు సత్యం.. నీ అభిప్రాయం చెప్పు" అన్నారు.. "ఈ పెళ్ళి అయితే మీరు సంతోషంగా ఉంటారా నాన్న" అన్నాను.. "పిచ్చి తల్లీ..!!!!!పెళ్ళి అనేది ఒకరి సంతోషం కోసం కాదు తల్లీ..సంతోషం పంచడానికి.. నీకు, మాకు, మన అందరికీ.. ఇక నీ ఇష్టం" అన్నారు నాన్న..

అప్పుడు అనిపించింది నన్నూ,నా అందాన్నీ చూసి రాలేదు నాన్న మంచితనం చూసి సంబంధాలు వచ్చాయనీ.. ఊ.. ఇంకేం ఉంది.. రెండు నెలల్లో శ్రీకాంత్ కి నాకు పెళ్ళి అయిపోయింది.. యేడు సంవత్సరాలు గడిచాయి.. శ్రీకాంత్ ని లాస్య నూ చూసినప్పుడల్లా నాన్న, నేను గుర్తొస్తాం.. నా ప్రపంచంలోకి చాలా మంది వచ్చి వెళ్ళారు.. కాని నాన్న ఎప్పుడూ అలాగే ఉన్నారు.. నాన్న ఇప్పటికీ ఏమి మారలేదు.. అదే జాగర్త.. అదే అభిమానం.. అదే ఆప్యాయత.. అదే ప్రేమ.. ఎందుకంటే తన ప్రపంచంలో నేనొక్కర్తినే.. లవ్ యు నాన్న..

(తల్లి తండ్రి చెప్పిన మాట వినకుండా స్వతంత్ర భావాలతో ముందుకెళ్తున్న ఇప్పటి జనరేషన్ కు ఈ నా కథ అంకితం... ఎవరినైనా నొప్పిస్తే క్షమించగలరు...)

❖ ❖❖ ❖❖ ❖❖ ❖



# బాలానందం

## మీకు తెలుసా?

1. దక్షిణ భారత దేశంలో ఒకే ఒక చోట రాతి గుహలో జైన ఆలయం నిర్మించబడి వుంది. అది ఎక్కడ వున్నది?
2. ‘ఎగిరే పాము’ అనే పేరు దానికి ఎలా వచ్చింది?
3. ప్రపంచంలోకెల్లా అతి ఎత్తైన ప్రదేశంలో పూచే పువ్వు ఏది?
4. ‘రేఫ్రిజిరేటర్’ ను ఎవరు కనుక్కొన్నారు?
5. మన దేశంలో ప్రవహించే ఒక నదికి నాలుగు పేర్లు వున్నాయి. ఆ నది ఏది? పేర్లు ఏవి?
6. గ్రంధాలయాన్ని నెలకొల్పిన మొట్టమొదటి గ్రీక్ దేశస్తుడు ఎవరు?
7. గురు నానక్ భక్తి గీతాలు ఆలపించేటప్పుడు ఆయన శిశ్యుల్లో ఒకరు ఆయన వెంట వుంటూ ‘రబాబ్’ వాయించేవాడు. ఆయన పేరేమిటి?
8. మనుషులు సాధారణంగా నిముషానికి ఎన్నిసార్లు గాలిపీలుస్తారో తెలుసా?
9. వింధ్యకు దక్షిణంగా వున్నా చాలా ఎత్తయిన కొండ శిఖరం ఏది?
10. గెలుపొందిన వారు వెనుకకు, ఓడిపోయిన వాళ్ళు ముందుకు వెళ్ళే ఆట ఏది?

(చందమామ వారి సౌజన్యంతో – సమాధానాలు తరువాయి సంచికలో)

మీ సమాధానాలు vahini@sydneytelugu.org పంపగలరు.




Apex
Dental Centre
Gentle, caring, quality dentistry
FREE
Initial
Consultation*
✓ General & preventative care
✓ Complete family care
✓ Cosmetic dentistry
✓ Gum disease and bad breath
✓ Crowns & Bridges
✓ Implants
✓ Full and partial dentures
* For non health fund members and no gap for health fund members.
We have Hindi, Telugu, Kannada, Marathi, Gujrati speaking dentists
FOUR CONVENIENT LOCATIONS
BAULKHAM HILLS
Suite 110, 10 Century Cct
Tel: 8850 4525
LIVERPOOL
Suite 4,61 Moore St
Tel: 9602 7815
QUAKERS HILL
206 Farnham Rd
Tel: 9626 5553
WENTWORTHVILLE
31/15-17 Lane St
Tel: 98964949
CALL TODAY FOR AN APPOINTMENT 1300 APEX DENTAL
www.apexdentalcentre.com.au


Belhaven Manor a function lounge
Celebrate life with a taste of heaven n essence of beauty
Belhaven
Invites You
to be among the first to experience our
new function centre right in the heart of Wentworthville
Belhaven Manor
Belhaven Manor is a stunning Tuscan inspired venue, elegantly designed around antique style features, gorgeous courtyards, water fountains, and a sweeping private balcony. Belhaven Manor strives for excellence, and to give our clients a personal one on one experience.
Whether your event is an intimate dinner or large scale wedding, we have a room to suit all. Our 3 private self-contained rooms, all featuring simplistic elegance and outdoor areas are perfect for your wedding, engagement, birthday or even a christening or communion, and are designed to allow your personal taste to flow through. With an extensive modern menu, your guests will enjoy an enchanting dining experience.
Contact Us
82 Station Street
Wentworthville - 2145
Jyothi Arshanapalli : +61 415 129 999
Sanjay Siripiri : +61 403 437 683
@
YourBelhaven@gmail.com
www.belhavenmanor.com.au

# సంస్కృతం నేర్చుకుందాం


## SRI LALITHĀ DHYĀNA VERSE

***సేకరణ : నాగజ్యోతి లొల్ల***

| |
|---|
| అతిమధురచాపహస్తామపరిమితా మోదబాణ సౌభాగ్యాం<br>అరుణామతిశయకరుణామభినవకులసుందరీం వందే |
| अतिमधुरचापहस्तां अपरिमितामोदबाण सौभग्यां।<br>अरुणामतिशयकरुणां अभिनवकुलसुन्दरीं वन्दे॥ |
| atimadhuracāpahastāṁ aparimitāmodabāṇa saubhagyāṁ \|<br>aruṇāmatiśayakaruṇāṁ abhinavakulasundarīṁ vande \|\| |

| Sankrit words/sentence | English Transliteration | English Translation | Telugu Translation |
|---|---|---|---|
| अतिमधुर | *ati – extremely*<br>*madhura –sweet*<br>*(meaning sugarcane)* | sugarcane | అతి మధురం (చెరకుగడ) |
| चाप हस्तां | *cāpa – bow*<br>*hastāṁ - in hand* | bow in hand | చేతిలో విల్లు |
| अपरिमिता मोदबाण | *aparimitā – infinite*<br>*moda* – delight<br>*bāna - arrow* | arrow of infinite delight | అనంత ప్రమోదం బాణం |
| सौभग्यां | *saubhagyāṁ* | auspiciousness, prosperity | సౌభాగ్యం |
| अरुणाम | *aruṇa – dawn (red cmplexioned)* | appearing like the sun at dawn | వేకువ సూర్యుని వంటి<br>ఎరుపు ఛాయతో |
| अतिशय करुणां | *atiśaya – excess, abundant*<br>*karuṇāṁ - compassionate* | abundantly compassionate | సమృద్ధమైన కారుణ్య తో |
| अभिनव | *abhinava – young, fresh* | young and fresh | అభినవ |
| कुल सुन्दरीं | *kula – race, family*<br>*sundarīṁ - beautiful* | epitome of beauty | కుల సుందరీ |
| वन्दे | *Vande –worship* | I worship | నేను ఆరాధించు |

“I worship (Sri lalithā), who is red complexioned like the dawn sun, holding a bow of sugarcane, with arrows of infinite delight and prosperity, who is abundantly compassionate, young and fresh, and an epitome of beauty.”



# తెలుగు అసోసియేషన్, సిడ్నీ

## జులై 2016

శ్రీ దుర్ముఖి నామ సంవత్సర జ్యేష్ఠ బ ఏకాదశి నుండి ఆషాఢ బ ద్వాదశి వరకు

**పంచాంగ కర్తలు:** వేలి శివరామకృష్ణ శాస్త్రి (సిడ్నీ) & శర్మా భాస్కర శర్మ (మెల్బోర్న్)

| | | | | | |
|---|---|---|---|---|---|
| **1** | శుక్ర బ ఏకాదశి 7:43<br>భరణి 6:28<br>వ 5:29- 5:21; 16:30 -18:06 | *Term 2 ends NSW, ACT* | **17** | ఆది శు ద్వాదశి 7:57<br>జ్యేష్ఠ 18:18<br>వర్జ్యం లేదు | |
| **2** | శని బ ద్వాదశి 4:48<br>కృత్తిక 4:30<br>వ 19:07 to 20:35 | | **18** | సోమ శు త్రయోదశి 8:51<br>మూల 19:34<br>వ 17:53 to 19:34 | *Term 3 begins NSW, ACT* |
| **3** | ఆది బ త్రయోదశి 2:01<br>బ చతుర్దశి 23:16<br>రోహిణి 2:26 వ 7:35 to 9:4 | | **19** | మంగళ శు చతుర్దశి 9:06<br>పూర్వాషాఢ 20:17<br>వ 5:28 to 7:06 | గురు (వ్యాస) పూర్ణిమ |
| **4** | సోమ బ అమావాస్య 20:55<br>మృగశిర 0:31 ఆరుద్ర 23:02<br>వ 8:24 to 9:54 | ● | **20** | బుధ శు పూర్ణిమ 8:59<br>ఉత్తరాషాఢ 20:38<br>వ 4:24 to 6:02 | ● |
| **5** | మంగళ శు పాడ్యమి 19:00<br>పునర్వసు 21:55<br>వ 10:29 to 12:00 | ఆషాఢం ప్రారంభం | **21** | గురు బ పాడ్యమి 8:11<br>శ్రవణం 20:25<br>వ 0:36 to 2:11 | |
| **6** | బుధ శు విదియ 17:44<br>పుష్యమి 21:25<br>వ 5:45 to 7:19 | | **22** | శుక్ర బ విదియ 7:09<br>ధనిష్ఠ 19:52<br>వ 0:20 to 1:54 | |
| **7** | గురు శు తదియ 17:01<br>ఆశ్లేష 21:43<br>వ 10:23 to 12:00 | | **23** | శని బ తదియ 5:41<br>శతభిషం 19:08 వ 2:51 to 4:24 | |
| **8** | శుక్ర శు చవితి 17:13<br>మఖ 22:41<br>వ 10:12 to 11:52 | | **24** | ఆది బ చవితి 4:06<br>పూర్వాభాద్ర 18:04<br>వ 1:15 to 2:47 | |
| **9** | శని శు పంచమి 18:08<br>పుబ్బ పూర్తి<br>వ 7:14 to 8:57 | | **25** | సోమ బ పంచమి 2:13<br>ఉత్తరాభాద్ర 16:52<br>వ 3:11 to 4:42 | |
| **10** | ఆది శు షష్ఠి 19:40<br>పుబ్బ 0:21<br>వ 8:16 to 10:02 | | **26** | మంగళ బ షష్ఠి 0:13<br>బ సప్తమి 22:05 రేవతి<br>15:38 వ 4:15 to 5:46 | |
| **11** | సోమ శు సప్తమి 21:38<br>ఉత్తర 2:45<br>వ 12:06 to 13:52 | *Term 3 begins VIC* | **27** | బుధ బ అష్టమి 19:53<br>అశ్విని 14:10 వ 10:25 to<br>11:55 వ 23:10 to 0:40 | |
| **12** | మంగళ శు అష్టమి పూర్తి<br>హస్త 5:26<br>వ 14:25 to 16:13 | | **28** | గురు బ నవమి 17:31<br>భరణి 12:40<br>వ 23:57 to 1:27 | |
| **13** | బుధ శు అష్టమి 0:01<br>చిత్త 8:22<br>వ 14:40 to 16:28 | | **29** | శుక్ర బ దశమి 15:15<br>కృత్తిక 11:15<br>వర్జ్యం లేదు | |
| **14** | గురు శు నవమి 2:26<br>స్వాతి 11:23<br>వ 17:36 to 19:23 | | **30** | శని బ ఏకాదశి 13:03<br>రోహిణి 9:45<br>వ 2:15 to 3:45<br>వ 15:02 to 16:33 | |
| **15** | శుక్ర శు దశమి 4:43<br>విశాఖ 14:04<br>వ 18:27 to 20:12 | | **31** | ఆది బ ద్వాదశి 10:58<br>మృగశిర 8:23<br>వ 16:26 to 17:58 | |
| **16** | శని శు ఏకాదశి 6:33<br>అనూరాధ 16:22<br>వ 22:25 to 0:09 | | | వ్యాఖ్యాముద్రికయా లసత్కరతలం సద్యోగ పీఠస్థితమ్\|<br>వామే జానుతలే దధానమపరం హస్తం సువిద్యా నిధిమ్\|\| | |

| Sydney | | | Melbourne | | |
|---|---|---|---|---|---|
| Sun | Rise | Set | Sun | Rise | Set |
| 1 | 7:00 | 16:57 | 1 | 7:36 | 17:11 |
| 8 | 7:00 | 17:00 | 8 | 7:35 | 17:15 |
| 15 | 6:57 | 17:04 | 15 | 7:32 | 17:19 |
| 22 | 6:54 | 17:08 | 22 | 7:28 | 17:24 |
| *29 | 6:49 | 17:13 | 29 | 7:22 | 17:30 |

| రాహు కాలం | |
|---|---|
| ఆది. | From 16:30 to 18:30 |
| సోమ. | From 07:30 to 09:30 |
| మంగళ. | From 15:00 to 16:30 |
| బుధ. | From 12:00 to 13:30 |
| గురు. | From 13:30 to 15:00 |
| శుక్ర. | From 10:30 to 12:00 |
| శని. | From 09:00 to 10:30 |

గమనిక:

అన్ని సమయములు AEST లో ఇవ్వబడెను
బ – బహుళ/కృష్ణ; శు – శుద్ధ;
పూ – పూర్వ; ఉ - ఉత్తర
వ – వర్జ్యం "నుండి" - "వరకు"
తిథి & నక్షత్రం "వరకు"
పూర్తి – తిథి/నక్షత్ర రాత్రి వ్యాప్తి (24 గం)

పంచాంగము దృక్ సిద్ధాంత చిత్ర పక్ష ఆయనాంశ పద్ధతిని గుణించబడినది.

Graphic designer: మల్లిక్ రాచకొండ

SREENIVAS KUCHI
Registered Tax Agent & Accountant
VINS Taxation Services
Level 1, Suite 37
48-50 George Street
Parramatta NSW 2150
O: (02) 9893 7877
M: 0413 362 797
F: (02) 9893 9566
Email: kuchi@vinstax.com
www.vinstaxation.com.au


TaxNET AUSTRALIA
Suit 7 Level 7,Strathfield Plz.
11 Boulevarde Pde
Strathfield, NSW 2135
Gopal K Gatiganti
Regd. Tax Agent
Ph: 9746 5858 Fax: 9746 5865
Mob: 0433 333 585
gopal@taxnetaustralia.com.au
www.taxnetaustralia.com.au


Send money
anytime,
to any bank account
in India
$0 fee when you send
over $1000*
ELEVEN
Good Call™
MoneyGram.
money transfer
moneygram.com.au
/moneygram
@moneygramMe
Send at: 7-Eleven, and anywhere you see the MoneyGram sign
* Transfer fee applies to send amount of AUD 1,000 or lower. In addition to the transfer fee, a currency exchange rate may also apply. MoneyGram also makes money from currency exchange. Service available 24/7 at participating 7-eleven locations. MoneyGram and the Globe are marks of MoneyGram. All other marks are the property of their respective owners. © 2016 MoneyGram.



New Medical Centre
WESTMEAD
DOCTORS
Now OPEN!
Shop 6, Ground Floor,
Coles Westmead
We are open 7 days!
Bulk Billing
Male and Female GPs
Psychologist
Physio
Podiatrist
Dietitian
Specialists
Ph: 9687 4000